# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ రావు





**మన తొలివెలుగు సిటీ బ్యూరో (29ఆగస్టు 2026) :** పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చత్రినాక ఇన్‌స్పెక్టర్ ఎస్. కోటేశ్వర్ రావు, ఎస్ఐ హసీనా బేగం ఆధ్వర్యంలో ఉప్పుగూడ రైల్వే స్టేషన్‌లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ రావు మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బ్యాంక్ అధికారులమని ఫోన్ చేసి ఓటీపీలు, పిన్ నంబర్లు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వొద్దని సూచించారు. తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయడం, ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయడం వల్ల బ్యాంకు ఖాతాల్లోని డబ్బు మాయమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎస్ఐ హసీనా బేగం మాట్లాడుతూ, మహిళలు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్, డయల్ 100/112, సైబర్ మిత్ర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 100కు పైగా ప్రజలు పాల్గొనగా, పెట్రోల్ కార్–01, బీసీ–03 సిబ్బంది ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలని కోరారు.

# మేజర్ ధ్యాన్‌చంద్ జీవితం ప్రతి యువకుడికి ఒక గొప్ప ప్రేరణ కావాలి

ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం




**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** మేజర్ ధ్యాన్‌చంద్ జీవితం ప్రతి యువకుడికి ఒక గొప్ప ప్రేరణ కావాలని కష్టపడి పనిచేస్తే, లక్ష్యంపై దృష్టి పెడితే, ఎన్ని అడ్డంకులు ఎదురైనా విజయం సాధించవచ్చని ఎస్.సి కార్పొరేషన్ ఈ.డీ జినుకల శ్యామ్ సుందర్, జిల్లా యువజన, క్రీడాల అధికారి కే. ధనంజనేయులు అన్నారు. శనివారం ఇండోర్ స్టేడియంలో జాతీయ క్రీడ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరం ధ్యాన్‌చంద్ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లోనూ, విద్యలోనూ, జీవితంలోనూ ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి ఎఫ్ సెక్రెటరీ ధాశరథ రెడ్డి, పీడీలు రఘువీర్ సింగ్, రమేష్ రెడ్డి , ఐలయ్య, నాతి కృష్ణమూర్తి, రమణ, గోపాల్, డి.సి.ఓ నాగార్జున, ఠాకూర్ కాంబాట్ అకాడమీ కిక్ బాక్సింగ్ కోచ్ చెన్న రాజేష్, కార్యాలయ సిబ్బంది జానకిరాములు, మురళి, జయ, రేణుక, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా బహార్ పేట్ లో శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు ఎనబోయిన జాంగిర్ ఆధ్వర్యంలో..






**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (29 ఆగస్టు2026) :** భువనగిరి ముదిరాజ్ సంగం వార్డ్ అధ్యక్షులు సిద్ధంకి కోటయ్య ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి అంగరంగ వైభవంగ డబ్బు చప్పులతో బోనాల ఊరేగింపు జరిగింది. ఈ బోనాల ఉత్సవంలో భువనగిరి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎనబోయిన జహంగీర్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ.. ఆ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు భువనగిరి పట్టణ ప్రజలందరిపై ఉండాలని, తల్లి చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కోలుపుల కమలాకర్, కూర వెంకటేష్, మాటూరు అశోక్, కొలుపుల నాగరాజు,కూర శ్రీనివాస్, ఎనబోయిన చంద్రశేఖర్, కొలుపుల కిష్టయ్య, పలపటి శ్రీనివాస్, తుపాకుల అనిల్, సైదులు, శ్రీకాంత్, సూరి, ముదిరాజ్ బంధువులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్యన్స్ స్కూల్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం







**మన తొలివెలుగు జోగులాంబ ?గద్వాల జిల్లా బ్యూరో రిపోర్టర్ గడ్డం సుధాకర్ :** గద్వాల పట్టణ ఆర్యన్స్ స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఎంతో ఉత్సాహంగా, ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండెంట్ లక్ష్మణ్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ?గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పదిహేను మంది విద్యార్థులు ఒక వరుసలో మోకాళ్లపై నిలబడి, తెలుగు వర్ణమాలలోని ‘అ’ నుండి ‘అః’ వరకు అక్షరాలు రాసిన పలకలను ప్రదర్శిస్తూ తెలుగు భాష ప్రాముఖ్యతను చాటారు. “ఆర్యన్స్ ది స్కూల్” పేరుతో తెలుగులో రాసిన పలకను ఒక విద్యార్థి పట్టుకోగా, మిగిలిన వారు అచ్చులను ప్రదర్శించారు. ?ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఐ. లక్ష్మణ్ మాట్లాడుతూ.. తెలుగు భాష మన సంస్కృతికి, సంప్రదాయానికి ప్రతీక అని, ఆ భాషను రక్షించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. పిల్లల్లో తెలుగు భాష పట్ల మక్కువ పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు తెలుగు అక్షరాలను స్పష్టంగా రాసి, ఉచ్చరించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ ?కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

# ప్రైమ్ కేర్ హాస్పిటల్ లో నర్స్ అనుమానాస్పద మృతి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (29 ఆగస్ట్ 2026)** మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధి తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ హాస్పిటల్ లో నర్స్ అనుమానాస్పద మృతి చెందింది. ప్రైమ్ కేర్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్స్ శిరీష మృతి.. సమాచారం అందడంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఆస్పత్రి సిబ్బందిని విచారించారు.శిరీష మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై వివరాలు తెలుసుకునేందుకు ఆస్పత్రికి చేరుకున్న శంషాబాద్ డీసీపీ రాజేష్ మృతి వెనుక అసలు కారణమేంటి? పోలీసుల దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది.

# ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండలం అధికార ప్రతినిధిగా యంజాల శివకుమార్ ఎన్నిక



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (29 ఆగస్ట్ 2026)**ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండలం అధికార ప్రతినిధిగా జల్ పల్లి కి చెందిన యంజాల శివకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్మార్పీఎస్ అంటే ఎలాంటి మచ్చ లేనటువంటి ఉద్యమం. ఈ ఉద్యమం సాధించిన ప్రతి ఫలాలు ఒక్క మాదిగ జాతికే కాకుండా సమాజంలోని పేద వర్గాల అందరికీ ప్రభుత్వ ప్రతి ఫలాలు అందించడం జరిగిందన్నారు. సమాజంలో అధికారులలో ఈ ఉద్యమం అంటే ఓ గౌరవం అలాంటి ఉద్యమానికి బాలాపూర్ మండలం ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టినటువంటి తాను ఇకముందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలకు అనుగుణంగా కార్యక్రమాలను చేపడుతానని, అణగారిన పేద ప్రజల కోసం , వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. సమాజంలోని రాజ్యాధికార దిశగా ఆర్థిక అసమానతలను తొలగించే దిశగా ప్రయాణిస్తానని ఈ సందర్భంగా శివకుమార్ తెలిపారు

# శ్రీకాంత్ రెడ్డి కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (29 ఆగస్ట్ 2026)** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి అన్న శ్రీకాంత్ రెడ్డి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాలాపూర్ చౌరస్తాలోని సాయి నగర్ కు చేరుకొని శ్రీకాంత్ రెడ్డి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగకు వచ్చిన మహిళ చత్రినాకలో అదృశ్యం

ఆచూకీ కోసం పోలీసులు గాలింపు



**మన తొలివెలుగు చాంద్రాయణగుట్ట (29ఆగస్టు 2026) :**రాఖీ పండుగ జరుపుకునేందుకు పుట్టింటికి వచ్చిన మహిళ అదృశ్యంమైన సంఘటన ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 28 న శు క్రవారం సాయంత్రం 4 గంటలకు ఎ. సంగీత (40) తన కూతురు విజయలక్ష్మితో కలిసి తల్లి ఇంటికి వచ్చింది. రాత్రి 7 గంటలకు ఢిల్లీ మిఠాయి షాప్, ఛత్రినాక వద్ద షేర్ ఆటో ఎక్కి చాంద్రాయణగుట్ట వైపు బయలుదేరారు. మనవరాలు విజయలక్ష్మి కోసం ఎదురుచూస్తూ తల్లి ఆటో దిగగా, ట్రాఫిక్ రద్దీ కారణంగా ఆటో డ్రైవర్ ఆమె దిగిన విషయం గమనించకుండా వెళ్లిపోయాడు. ఆటోలో సంగీత ఉండిపోయింది. మానసిక పరిస్థితి కారణంగా ఆమె తన ఇంటి అడ్రస్ చెప్పలేని పరిస్థితిలో ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. తప్పిపోయిన మహిళ వివరాలు పేరు ఎ. సంగీత, వయస్సు 40, ఎత్తు 5.2 అడుగులు, తెలుపు ఛాయ, నీలం–ఎరుపు చీర ధరించింది. చిరునామా మీర్‌ఖాన్‌పేట్, కందుకూరు మండలం, రంగారెడ్డి జిల్లా. ఛత్రినాక ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ రావు 8712660398, ఎస్ఐ మజీద్ అలీ 8712568293 ఈ నెంబర్లపై ఆమె ఆచూకీ తెలిసిన వారు చత్రినాక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# మంత్రి వాకిటి శ్రీహరికి రాఖీ కట్టిన సర్పంచ్ పద్మావతి నర్సింహులు



**మన తొలివెలుగు జోగులాంబ గద్వాల్ జిల్లా బ్యూరో రిపోర్టర్ గడ్డం సుధాకర్ :** ?రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడ్డందొడ్డి గ్రామ సర్పంచ్ పద్మావతి నర్సింహులు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆమె రాఖీ కట్టి, ఆత్మీయంగా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వసంత రాణి కి ఘన నివాళులు అర్పించిన క్యారగారి శ్రీధర్, మదారి శ్రీనివాస్



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (29 ఆగస్ట్ 2026)** ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం మాతృమూర్తి వసంత రాణి శివైక్యం చెందారని చింతిస్తూ వారి స్వగృహానికి వెళ్లిన రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారంగారి శ్రీధర్, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మదారి శ్రీనివాస్ తదితరులు వసంత రాణి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాగరిగారి ప్రీతంని పరామర్శించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ , యువ నాయకులు తడకల నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి




**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (29 ఆగస్టు2026) :** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర 3వ మహాసభలను జయ ప్రదం చేయాలని కోరుతూ భువనగిరిలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదని, యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను జ దేశభక్తిని, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను పాదుకొల్పడానికి అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం విద్యా వైద్య వ్యాపారాన్ని అరికట్టాలని, అవినీతికి వ్యతిరేకంగా యువత పోరాటం చేయాలన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని జంతర్ మంతర్ వద్ద విద్యార్థి యువత ఆందోళన నిరూపించిందన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలనీ,సెప్టెంబర్ 8, 9 10 తేదీలలో విద్యా వైద్యం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే యువజన ప్రదర్శన బహిరంగ సభను, రాష్ట్ర 3వ మహాసభలను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, జిల్లా కోశాధికారి సామల శోభన్ బాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐవైఎఫ్ నాయకులు వడ్ల ఆకాష్, జానా చింటూ, గీస సాయి తదితరులు పాల్గొన్నారు.
.

